విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 15, మే 2023

నూరుకోట్లు మోసం చేశానన్నావు నిరూపించగలవా..?

- 18 లక్షలు పెట్టి వైకాపా నుండి బుడ్డాను కొన్నది నిజం కాదా...
- నారా లోకేష్ పై ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఫైర్

విశాలాంధ్ర - నంద్యాల : నాకు చీటింగ్ చక్రపాణి పేరు పెట్టానన్నావ్, చాలా సంతోషం, మీ చీటింగ్ స్కూల్లో ఆరేళ్ల పాటు చదువుకున్న నేను చీటింగ్ మనిషి అయితే ఒకసారి జిల్లా అధ్యక్ష పదవి, రెండుసార్లు ఎమ్మెల్సీ పదవి ఎలా ఇచ్చారు..? ఎవరిని చీట్ చేసి నా సొంత పని చేసుకున్నానో రుజువు చెయ్..రాజకీయ సన్యాసం తీసుకుంటా అని ఆత్మకూర్ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నారా లోకేష్ కు సవాల్ విసిరారు. ఆదివారం నంద్యాలలోని శిల్పా చక్రపాణి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు యువగళం సభలో తనపై చేసిన ఆరోపణలకు శిల్పా బదులిస్తూ వర్ధన్ బ్యాంకు పెట్టి నూరుకోట్లు మోసం చేశానన్నావు నిరూపించగలవా అని పేర్కొంటూ ఆ బ్యాంక్ కార్యాలయ ప్రారంభానికి పిలిస్తే వెళ్లా, రుణాలు తీసుకోండని చెప్పినాను అంతే గాని, డిపాజిట్లు చేయమని చెప్పినానా..? మొత్తం వసూళ్లు 2 కోట్లే అని ఎస్పీనే స్టేట్మెంట్ ఇచ్చాడన్నారని, నా క్యారెక్టర్ ఏంటో మీ నాయన చంద్రబాబునడిగితే చెబుతాడన్నారు. పత్తికొండలో ఆనాటి డిప్యూటీ సీఎంను పక్కనపెట్టి బస్సులోకి నన్ను పిలిపించుకున్నాడని, జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలను కొనేందుకు భేరసారాలు జరపమని నన్ను ప్రోత్సహించలేదా అని నిలదీశారు. రాష్ట్రంలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను మీ నాయన సంతలో పశువుల్లాగా బేరమాడి కొనలేదా? ఇప్పుడు నీ పక్కనే ఉన్న బుడ్డా రాజశేఖర్ ని 18 లక్షలు పెట్టి కొన్నది వాస్తవం కాదా.? అని నిలదీశారు. ఇద్దరం మహానంది కోనేరులో మునిగి ప్రమాణం చేద్దాంరా అంటూ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మహానంది ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, శిల్ప భువనేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా సేవలు చిరస్మణీయం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : మదర్ థెరీస్సా సేవలు చిరస్మరణీయమని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భానుసింగ్ అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్ లో ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా మన దేశంలో మిషనరీ ఆఫ్ చారిటీస్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజా ఉపయోగకరమైన సేవలను అందించడం ఆమెకే సాధ్యమని తెలిపారు. ప్రపంచంలో ప్రేమను పంచడంలో

తల్లికి మించిన వారు లేరని అన్నారు. కార్యక్రమంలో మౌలాలి, గోపాల్, గాలయ్య, దాసప్ప, రామ సుందర్ రెడ్డి, సభ్యులు సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, నేత్రానందం, సదానంద రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

పదోన్నతులు మాకొద్దు

విశాలాంధ్ర - నంద్యాల : ఉన్నతి లేని పదోన్నతులు మాకొద్దని ఎస్టీయు

జిల్లా అధ్యక్షులు అజాంబేగ్, రాష్ట్ర సహా అధ్యక్షుడు చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. నేడు ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు అజాం బేగ్, రాష్ట్ర సహా అధ్యక్షుడు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ఆశాస్త్రయమైన పదోన్నతుల విధానానికి స్వస్తి పలికి గతంలో నిర్వహించిన విధంగా డిపార్ట్మెంట్ ద్వారా పై పోస్టులకు పదోన్నతులు ఇచ్చి వెంటనే వారికి వేతన స్థిరీకరణ చేయాలని అలా కాకుండా జనవరిలో నిర్వహించిన అదనపు అలవెన్సులతో 2500 కూడిన ప్రమోషన్లలో ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు వెళ్లి పనిచేసిన కూడా ఎలాంటి ప్రయోజనం లేక పోవడంతో మరీ 10 ప్లస్ 2 పాఠశాలలకు ఇదే విధానంలో పదోన్నతులు నిర్వహించాలని భావిస్తే సంఘటితంగా వాటిని ఎస్టీయు సంఘపక్షాన అడ్డుకుంటామన్నారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవేంద్ర రెడ్డి, నాగేశ్వర్ నాయక్, సీనియర్ నాయకులు శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని

కన్నపకుంట సర్పంచ్ కళ్యాణి అన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల తాగునీరు, పశువుల నీటికొరకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివారం గ్రామంలోని పలు చెడిపోయిన బోర్ లకు మరమత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామములో కరెంట్ లేనప్పుడు కూడా ప్రజలకు, పశువులకు నీటి సమస్య వుండ కూడదని బోర్లను రిపేర్ చేయిస్తున్నమని కళ్యాణి తెలిపారు.

ఎస్సైకు సన్మానం

విశాలాంధ్ర - అవుకు : అవుకు ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ అద్దం

రూరల్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయిన ఎస్సై జగదీశ్వర్ రెడ్డిని అవుకు బలిజ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగదీష్ రెడ్డి మాట్లాడుతూ సంఘం నాయకులు అంతా ఏకతాటిపై నడిచి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసుకుని ఐకమత్యంగా ఉండాలని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో మంచి సేవా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు కుసుకుంట్ల రమణ, సెక్రటరీ పోన్నపటి రమణ, జాయింట్ సెక్రెటరీ వేటూరి రమణ, గౌరవ అధ్యక్షుడు మావిళ్ళ సుబ్బన్న, ట్రెజరర్ జక్కా మధు, కాపు సంక్షేమ సేన నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు, శనిగల వెంకటేశ్వర్లు, గాజుల కృష్ణ కుమార్ సాయంత్రం సభ్యులు పాల్గొన్నారు.

ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఖరారు

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ

తరపున రాబోయే 2024 ఎన్నికలకు ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులుగా అబ్బాస్, పి.అక్బర్ ఖాన్ లను పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఫీ మౌలానా, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలాంలు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జెండా రెపరెపరాడాలని, ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎంపీ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తరఫునుంచి పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు హారూన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర -చాగలమర్రి : పట్టణంలోని ఆర్ సి ఎం ఉన్నత పాఠ శాలలో

2003-2004 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. కర్నూలు, కడప, అనంతపురం, హైదరాబాదు, చెన్నై,బెంగళూరు తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 60 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.అలనాటి జ్ఞాపకాలను,మధుర స నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి, అప్పటి ఉపాధ్యాయులైన మౌలాలి, రాజ్ కుమార్, సునీల్,రమేష్,క్రిష్ణయ్య ఉపాధ్యాయేతర సిబ్బంది బాలస్వామిలను శాలువ,పూలమాలలతో సన్మానించారు. అనంతరం మృతి చెందిన పూర్వ ఉపా ధ్యాయులైన సురేష్ వర్మ,నారాయణమ్మ,చిన్నపురెడ్డి,దస్తగిరిలకు నివాళి అర్పించారు. పూర్వవిద్యార్థులు పెద్దయ్య,ప్రసన్న కుమార్,రవీంద్ర,టిఎస్ మహబూబ్ బాష, సురేఖ,నాగమణి,స్వరూప,రఫి,రియాజ్,రమణ,హర్షద్‌లాల్,పాల్గొన్నారు.

వైభవంగా జాతర

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కోటపాడు గ్రామంలో మారెమ్మ మాత జాతర అంగరంగ వైభవంగా ఆదివారం జరిగింది. బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు ఓబుల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా, పార్టీ నాయకులు వేరువేరుగా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారు అందరిని చల్లగా చూడాలని గ్రామ ప్రజలు మొక్కుబడులు చెల్లించుకున్నారు. అభిమానులు ఇచ్చిన విందులో ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నకిలీ రిజిస్ట్రేషన్‌లను చేయించే ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - నంద్యాల : విలువైన స్థలాలకు నకిలీ లీగల్ హెయిర్, డెత్ సర్టిఫికేట్లను సృష్టించి మోసపూరితమైన ఉద్దేశ్యముతో అమాయకులకు అమ్మి తప్పుడు రిజిస్ట్రేషన్ లను చేయించే ముఠా సభ్యులు చవ్వ పవన్, తిరుమల్, మౌలాలి, ఖాసిం, డాక్యుమెంట్ రైటర్లు సుమంత్, అస్లామ్, దాదాపీర్, నబీరసూల్ లను అరెస్టు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా మహానంది మండలం సీతారామపురం గ్రామానికి చెందిన సంగా లక్ష్మీకాంతరెడ్డి అను వ్యక్తి నంద్యాలలో నివసించే రౌడీషీటర్లయిన తిరుమల్, రాగినేని సంజీవ, మౌలాలి, ఖాసిం, చవ్వ పవన్, ఆవుల శ్రీనివాసులు అను వ్యక్తుల సహకారముతో నంద్యాల సమీపంలోని ఉదయానంద హాస్పిటల్ వెనుక వైపున ఉన్న 50 సెంట్ల స్థలమునకు సంబందించిన 3220/1995 డాక్యుమెంట్ ను మహేంద్రకర్ వెంకట లక్ష్మిబాయి పేరు మీద ఉన్నదని తెలుసుకొని సదరు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీని సంగా లక్ష్మీకాంతరెడ్డి తన అనుచరుడైన రాగినేని సంజీవ ద్వారా నంద్యాల సబ్-రిజిస్ట్రార్ నుండి పొంది, సదరు మహేంద్రకర్ వెంకట లక్ష్మిబాయి 2002లో చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికేట్ ను సృష్టించి, మహేంద్రకర్ వెంకటలక్ష్మిబాయికి కూతురిగా సోడమ్ వెంకటలక్ష్మమ్మకు నకిలీ ఫామిలీ సర్టిఫికేట్ సృష్టించి, ఆమె ద్వారా మొదటగా చవ్వ పవన్, ఆవుల శ్రీనివాసులు, హుస్సేన్ ల పైన నంద్యాల రిజిస్టర్ ఆఫీసులో 18.12.2020వ తేదీన వారికి అనుకూలముగా ఉన్న డాక్యుమెంట్ రైటర్ సుమంత్ సహకారంతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారని, తరువాత పవన్, ఆవుల శ్రీనివాసులు వారి పేరు మీద ఉన్న ప్లాట్లను నంద్యాల రిజిస్టర్ ఆఫీస్ లో డాక్యుమెంట్ రైటర్ దాదాపీర్ సహకారంతో చాంద్ బాడకి చెందిన పెరికల కిరణ్ కుమార్ కు 2021వ సం.లో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. అయితే సదరు 50 సెంట్ల స్థలములో గతంలో వేయబడిన 62, 63 నంబర్ ప్లాట్లకు అసలు ఓనర్ అయిన రూపనగుడి బాలసుబ్బారెడ్డి అను వ్యక్తి సదరు కిరణ్ కుమార్ కు, సోడమ్ వెంకట లక్ష్మమ్మకు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కు లీగల్ నోటీసులు పంపివ్వగా, సంగా లక్ష్మీకాంతరెడ్డి తన మోసం బయటపడిందని, తన అనుచరులయిన చవ్వ పవన్, ఆవుల శ్రీనివాసులకు సోడమ్ వెంకట లక్ష్మమ్మ ద్వారా తేదీ 18.12.2020 న చేయించిన రిజిస్టర్ ను నంద్యాల రిజిస్టర్ ఆఫీస్ నందు,

జనవరి నెల 2023వ సం.లో రద్దు చేసుకున్నారు. అయితే తరువాత పెరికల కిరణ్ కుమార్ తను మోసపోయానని తెలుసుకొని తను ఇచ్చిన 18 లక్షలు రూపాయలను తిరిగి ఇవ్వమని అడుగగా తిరుమల్, రాగినేని సంజీవల చేత కిరణ్ కుమార్ ను చంపుతామని బెదిరించినారని, వారికి భయపడి తేదీ 24.04.2023న నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, వారి పైన క్రైమ్ నంబర్ 75/2023 కేసు నమోదు అయినది. ఈ కేసులో ముద్దాయిలైన చవ్వ పవన్, తిరుమల్, మౌలాలి, ఖాసిం, డాక్యుమెంట్ రైటర్ లు సుమంత్, అస్లామ్, దాదాపీర్, నబీరసూల్ లను దర్యాప్తు అధికారి అయిన నంద్యాల డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి రైతునగరం ఏరియా వసంత నగర్ వెంచర్-2లో 14.05.2023న అరెస్టు చేసి వారి వద్ద నుండి కొన్ని డాక్యుమెంట్ పత్రాలు, ప్రభుత్వ అధికారుల, కార్యాలయాల నకిలీ సీల్లు, ఒక చెక్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఈ కేసులో పాల్గొన్న మరికొంత మంది ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.

కలెక్టర్ స్పందించి సాగునీరు అందించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని మండ్లం,తంగడంచ, భాస్కరపురం గ్రామాల పరిధిలో ఉన్న 5 వేల ఎకరాల మెట్ట భూములకు కృష్ణ జలాల ద్వారా తక్షణమే నీరు అందించాలనీ లిఫ్ట్ ఏర్పాటు చేసి తక్షణమే సాగునీరు అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఈ గ్రామాల రైతులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని, కృష్ణా జలాలు నందికొట్కూరు నియోజకవర్గ రైతంగా హక్కని గ్రామ రైతు సురేష్, శివ ప్రసాద్ లు అన్నారు. ఆదివారం మండ్లం గ్రామ రైతు సురేష్ ఆధ్వర్యంలో చేస్తున్న జలదీక్ష 19 రోజు కి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికై ఈ ప్రాంత రైతాంగం అనేక త్యాగాలు చేశారని,త్యాగం చేసిన వారి నోట్లో మట్టి కొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు సాగునీటి విషయంపై నోరు మెదపమెదపడం లేదని కనీసం ప్రాజెక్టులు ఎత్తిపోతల

పథకాలు తీసుకురావడం లో విఫలం చెందారన్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్, సాగునిటి అధికారులు స్పందించి మండ్లం గ్రామ రైతాంగా మెట్ట భూములకు లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని పెద్ద ఎత్తున ఉధృతం చేసి, గ్రామ రైతులను ఏకం చేసి చలో కలెక్టరేట్ కు పిలిపిస్తామని వారు పిలుపునిచ్చారు. నాయకులు సురేష, రైతులు అరుణ్, ప్రసాద్, నరసన్న, రవీంద్ర,దాసు పాల్గొన్నారు.

జన ఉప్పెన లా యువగళం నిర్వహిస్తాం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఈ నెల 21 నుండి ప్రారంభమయ్యే యువగలం కార్యక్రమాన్ని కనువిని ఎరుగని రీతిలో జన ఉప్పెనతో చరిత్ర సృష్టిస్తామని ఆళ్లగడ్డ నుండి అమరావతి వెళ్లే వరకు ప్రజా మద్దతు ఎలా ఉందో నార లోకేష్ మరిచిపోలేని విధంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. మండల పరిధిలోని చెన్నూరు, ఇసుకపల్లి, గ్రామాలలో ఆదివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా చెన్నూరులో 30 కుటుంబాలు, ఇసుకపల్లిలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆమె భర్త భార్గవరాం తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు చైతన్యంతో కదిలి రావాలని తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలనకు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. బందారు కృష్ణమూర్తి, మధు సుధాకర్, రామకృష్ణుడు, జలంధర్, గోపాల క్రిశ్నుడు, వెంకటరమణ, బాలముని వెంకట కృష్ణుడు, వెంకటేశ్వర్లు, పెద్ద పుల్లయ్య,

సుబ్బయ్య,,శంకర్, మళ్ళీ సంజీవ,తో పాటు. ఇసుకపల్లి మరియు చెన్నూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మేకల వేంకటేశ్వర్లుతో పాటు మరో 20 కుటుంబాలు టిడిపి లో చేరడం తో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప, ప్రభుత్వ చవక దుకాణ డీలర్ వెంకటరమణ, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

రాజకీయ పార్టీలకు బానిసలు కాకూడదు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : కాపు, బలిజ సంఘంనకు చెందినవారు రాజకీయ పార్టీలకు బానిసలు కాకుండా రాజ్యాధికారం కోసం ఐకమత్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాపు జేఏసీ చైర్మన్ దాసరి రాము అన్నారు. ఆదివారం స్థానిక కమతం వీధిలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి దాసరి రాము, విద్యాసంస్థలు, ఆసుపత్రుల అధినేత మిద్దె శాంతి రాముడు, హైకోర్టు న్యాయవాది గోగిశెట్టి నరసింహుడు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి కేవలం బలజలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని, దీనివల్ల తమ కులాలకు ఎటువంటి న్యాయం జరగడం లేదన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మనకోసం చాలా కష్టపడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ఆయనకు మనందరం మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పుడే కాపులను

ప్రభుత్వాలు గుర్తిస్తాయన్నారు. కార్యక్రమంలో మండల బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకటస్వామి, అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కోశాధికారి అర్జిగారి నరసింహుడు, వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గెలిపించండి... అభివృద్ధి చూపిస్తా

విశాలాంధ్ర -వెలుగోడు : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తే , ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 ఎమ్మెల్యే, 2 ఎంపీ లను గెలిపించి ఇస్తే , చెప్పలేనంత అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. నల్ల కాల్వ విడిది బస నుంచి 9 గంటలకు శ్రీశైలం నియోజకవర్గ ఇంచార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలసి యువగళం పాదయాత్ర ప్రాంభించారు. వెలుగోడు కు 11 గంటలకు చేరుకున్నారు.మధ్యలో అటవీ ప్రాంతంలో సేవ్ ది టైగర్ క్యాంపైన్ ప్రతినిధులు .ఇండియా వైల్డ్ లైఫ్ కన్వర్వేషన్ సోసిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఇమ్రాన్ సిద్దిఖీ తమ సమస్యలను వివరించారు. వెలుగోడు కాలేజీ దగ్గర గౌండాలు, ఎలెక్ట్రిసియన్, పెయింటర్ లతో ముఖాముఖి లో పాల్గొన్నారు. వారు తమ సమస్యలను వివరించారు.ఇసుక , దొరకడం లేదని, పనులు లేవని అన్నారు. ఇపుడు జగన్ ఇసుక మాఫియా తో కోట్లు గడించాడని , మేము అదికారంలోకి వస్తే ఇసుక ధరలు తగ్గిస్తాం. ఇరిగేషన్ పనులు ప్రారంభిస్తాం. స్కిల్స్ డెవలప్మెంట్ టెక్నాలజీ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.అన్నారు. గంట పాటు

అందరితో సెల్ఫీ లు దిగారు. తర్వాత 4 గంటలకు ప్రారంభమైన పాదయాత్రలో వెలుగోడు రిజర్వాయర్ ప్రదేశ ప్రాంతాన్ని నారా లోకేష్ పరిశీలించారు. అయ్యపురెడ్డి నగర్ వద్ద మత్స్యకారుల సమస్యలపై వినతిపత్రం , వికలాంగులు తమ సమస్యలతో వినతిపత్రం లోకేష్ కు అందజేశారు.పొట్టిశ్రీరాములు సెంటర్ లో మధిన టి సెంటర్లో నారా లోకేష్ టి తాగారు. బోయరేవుల గ్రామం వరకు పాదయాత్ర చేసి , అక్కడి విడిది చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి , గౌరు వెంకట రెడ్డి , నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్.పాంపల్లి గ్రామంలో గంగమ్మ జాతరను గ్రామ రైతు సంఘం పెద్దల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి అనంతరం గంగమ్మను కొలువులో ఉంచి సుగంధ పరిమళాలు వెదజల్లేలా పుష్పాలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. వేకువజామునే అమ్మవారికి ఛీరే, పసుపు, కుంకుమ, బోనాలు, నైవేద్యం భక్తులు మంగళ వాయిద్యాలతో తరలివెళ్లి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, విత్తనోత్పత్తి మాజీ అధ్యక్షుడు ఏవి సుబ్బారెడ్డి, ఇరిగేల రాంపుల్లారెడ్డి,

తదితరులతో పాటు గ్రామానికి చేరుకొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, నాయకులు కపురం శ్రీనివాస్ రెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, మద్దూరు రామకృష్ణారెడ్డితో పాటు గ్రామస్తులు ప్రజాప్రతినిధులకు ఘనస్వాగతం పలికి నాయకులకు పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చీకటి జీవో రద్దు ప్రజాస్వామ్య విజయం

విశాలాంధ్ర - బనగానపల్లి : జీవో నెంబర్ ఒకటి రద్దు ప్రజాస్వామ్య విజయమని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు పేర్కొన్నారు. ఆదివారం రాముడు మాట్లాడుతూ ప్రజల కష్టాలను రాష్ట్ర ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలపై ప్రజా సంఘాలు ప్రజలు మరియు రైతులు సీఎం దృష్టికి గాని న్యాయ నిపుణుల దృష్టికి గాని పీఎం దృష్టి కి తెలియపరచడానికి ధర్నాలు ర్యాలీలు చేయకుండా అడ్డుకోవడానికి వీలు, ఉండేలాగా, సమస్యను తెలియపరచడానికి వెళ్లే వారినీ అక్రమ అరెస్టులు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి తెచ్చిన జీవో వన్ హైకోర్టు కొట్టు వేయడంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పోరాటంతో జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయడం జరిగింది తెలిపారు.

మెగా శాఖాహార సద్భవన ర్యాలీ

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని పిరమిడ్

స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా శాఖాహార సద్భావన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో చలో నందికొట్కూరు కార్యక్రమంలో భాగంలో మహా కరుణ మెగా సద్భవన ర్యాలీ పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపం, రాజా వీధి, చౌడేశ్వరి టెంపుల్, సాయిబాబా పేట, బసిరెడ్డి జూనియర్ కాలేజీ, పంచముఖి వినాయక గుడి, సంగయ్య పేట, పటేల్ సెంటర్ కూడలిలో ర్యాలీ కొనసాగడం జరిగిందని ఈ ర్యాలీలో పాల్గొనడం చాలా సంతోషదాక విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అలువాల రామ్మూర్తి, కౌన్సిలర్ లాలు ప్రసాద్, మరియు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సామాగ్రి విరాళం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్

లో 1995 నుండి 2000 విద్యా సంవత్సరం వరకు విద్యనభ్యసించిన పూర్వపు విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అలనాటి తీపి గుర్తులను జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పి భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయులను సన్మానం చేశారు. విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు 35 వేల రూపాయల విలువ చేసే విద్యుత్ సామాగ్రి ని పాఠశాలకు పూర్వ విద్యార్థులు దానం చేశారు. విద్యార్థులుగా విద్యాబుద్ధులు నేర్చుకుని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా ఉద్యోగ ఉన్నత శిఖరాల కు చేరుకున్న విద్యార్థులను సైతం గురువులు అభినందించారు.

విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఉన్నత

పాఠశాల ఆవరణంలో ఆదివారం 1992. 93 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఇతర దేశాల నుంచి పలు రాష్ట్రాల నుంచి వచ్చి ఘనంగా ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మాజీ ప్రధానోపాధ్యాయుడు మహబూబుబాషను, రిటైర్డ్ గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ నాటి విద్యార్థులు నేడు ఎంతోమంది ఉన్నత పదవులలో ఉంటూ ప్రజలకు సేవ చేయడం గర్వకారణం అన్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుపై సంబరాలు

విశాలాంధ్ర - నంద్యాల : డిసిసి అధ్యక్షులు జై లక్ష్మీనరసింహ ఆదేశాల మేరకు మేరకు కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడంపై బండి ఆత్మకూరు మండలంలో సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు జావిద్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ బిజెపి పార్టీ కర్ణాటకలో చేసిన మతతత్వ రాజకీయాలకు చెంపపెట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, ప్రతి విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయం చేశారని, జై భజరంగబలి అని పిలుపునివ్వడం ఆయన మతతత్వానికి నిదర్శనం అన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనంగా మారి రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 15, మే 2023

తమ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆమెకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం

విశాలాంధ్ర - కర్నూలు : అమ్మగా జన్మనివ్వక పోయిన ఆమె మాకు అమ్మ.. ఆమె లేక పోతే మమల్ని పట్టించుకునే నాథుడే ఉండకపోయోవారేమో.. తలుసుకుంటేనే భయం వేస్తుంది.. మాతృ మూర్తికి నిర్వచనం శకుంతల..ఈ మాటలు ఎవరో అన్నవి కావు.. సాక్షాత్తు నిరాశ్రయ వసతిగృహంలో ఉన్న మహిళలు గోరంట్ల శకుంతలనుద్దేశించి అన్నమాటలివి.. మాతృ దినోత్సవం సందర్భంగా వసతిగ్రహంలో ఉన్న వృద్దులు, మహిళలు తమకు తల్లి..దైవం..అన్ని శకుంతల నేనని.. ఆమె వారికీ చేస్తున్న సేవలను గుర్తు చేస్తూ రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల ను ఘనంగా సన్మానించారు. తల్లి జన్మనిస్తే.. శకుంతల పునర్జన్మనిచ్చారని ఆమె సేవలను మహిళలు కొనియాడారు. తమాకోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆమెకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని మహిళలు తెలిపారు. అనంతరం వసతిగ్రహంలో ఉన్న తన తల్లి వయస్సు కలిగిన వృద్ధ మహిళలకు దుశాలువా లు కప్పి ఆమె ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాయలసీమ శకుంతల మాట్లాడుతూ ఎంత చేసిన ఏమి చేసిన, ఎన్ని జన్మలెత్తిన తల్లి రుణం తీర్చుకోలేనిదని, అమ్మకు అమ్మగా జన్మనివ్వడమే ఆమె రుణం తీర్చుకోగలమన్నారు. తనను మహిళలు సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. వారికీ సేవ చేసే అవకాశం రావటం పూర్వజన్మ శుక్రతంగా భావిస్తున్నానన్నారు. వారికీ ఎల్లపుడు సేవ

చేసుకుంటూ ఉంటానన్నారు. ప్రభుత్వాలు అనాథ, వృద్ధ మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమం లో మేనేజర్ కేర్ టేకర్ జి. లతాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీ కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన నాగరాజు కుమార్తె లేఖన అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి ఆదివారం మృతిరాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. లేఖన 2021-22 విద్యా సంవత్సరంలో పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసింది. తన పూర్వ విద్యార్థిని లేఖన మృతి చెందడం దురదుష్టకరం అన్నారు. లేఖనకు మంచి భవిష్యత్తు ఉండేదని, అయితే అకాల మరణం చెందడం బాధాకరం అన్నారు. అనంతరం మృతిరాలి తల్లికి 10,016 రూపాయలు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లక్ష్మన్న, కాంగ్రెస్ పార్టీ మండలనాయకులునాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంచి నీటి బోరు మరమ్మతు చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద మేజర్ గ్రామపంచాయతీలోని సినిమా లైన్ లో మంచి నీటి బోరు చెడిపోయిందని వెంటనే మరమ్మతు చేయాలని ఆదివారం ప్రజలు డిమాండ్ చేశారు. కొళాయి నీరు సక్రమంగా రాక బోరు నీటిపైన ఆధారపడి ఉన్నామని మంచినీటిబో రుని మరమ్మతు చేస్తే తాగునీటికి ఇబ్బంది ఉండదని అన్నారు. నీటి కోసం గంటల తరబడి వేచి చూస్తామని మంచినీటి బోరు మరమ్మత్తు చేస్తే మంచినీటికి ఇబ్బంది ఉండదని అధికారులు చర్యలు తీసుకుని బోరు మరమ్మతు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. నీటి దాహం ఎక్కువగా ఉంటుందని వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు.

విద్యుత్తు లైన్ మెన్‌ను నియమించండి

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుందలో రెగ్యులర్ విద్యుత్ లైన్మెన్ లేక తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని లైన్మెన్ నియమించాలని తుంగభద్రా రైతు సంఘం నాయకుడు కృష్ణయ్య వెంకటేష్ గాదెప్ప ఆదివారం డిమాండ్ చేశారు. రెగ్యులర్ లైన్మెన్ లేకపోవడంతో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆరోపించారు .విద్యుత్ సక్రమంగా సరఫరా కాక రైతులు ప్రజలు అల్లాడుతున్నారని వాపోయారు. లైన్మెన్ ఉంటే విద్యుత్ సమస్యలు తీరుతాయని అన్నారు. ఎండలుతీవ్రంగా ఉన్నాయని అందుకోసం విద్యుత్ ఏఈ సి చర్యలు తీసుకుని రెగ్యులర్ విద్యుత్ లైన్మెన్ నియమిస్తే ఎంతో అనుకూలమవుతుందని అన్నారు. విద్యుత్ సమస్యలపై ఉన్న లైన్మెన్లను సంప్రదిస్తే తమ పరిధిలోకి రాదంటూ జారుకుంటున్నారని అందుకోసం రెగ్యులర్ లైన్మెన్ ఉంటే విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని అన్నారు. తీవ్రంగా ఉన్నందున విద్యుత్ అధికారులు సక్రమంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న బీసీ రాజారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె : నెహ్రూ సిబిఎస్ స్కూల్‌లో బనగానపల్లె పట్టణానికి చెందిన పబ్బు సుబ్రమణ్యం కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నంద్యాల జిల్లా బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి.రాజారెడ్డి. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ ఖాన్, రాయలసీమ సలాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో రెండు గేదెలు మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని బెలుం సింగవరం గ్రామ పరిధిలో విద్యుత్ ఘాతంతో ఆదివారం రెండు గేదెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన రఘు రాముడు కూతురు ఐదు గేదెలను మేంˇడానికి సుంకేసుల రహదారి వైపు తీసుకెళ్లింది. అప్పటికే ప్రధాన విద్యుత్తు లైన్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా తీగలు నేలకు వాలైయి. ముందు వెళ్తున్న రెండు గేదెలు విద్యుత్ తీగలుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన మూడు గేదెలను రఘు రాముడు కూతురు దారి మళ్లించింది. మృత్యువాత పడ్డ రెండు గేదెల విలువ రూ1.5లక్ష చేస్తాయని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం కోరుతున్నది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం కే నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నెరవాడ గ్రామం సమీపంలోని వసుంధర గోడౌన్స్ వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు కల్లూరు మండలం సల్కాపురం గ్రామానికి చెందిన కురువ మధు కురువ వంశీ అనే ఇద్దరు వ్యక్తులు బైకుపై కర్నూలుకు వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆగి ఉన్న టిప్పర్ ఢీకొని ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో వంశీ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి, మృతుడు కురువ మధుకు భార్య పిల్లలు ఉన్నారు. సమాచారం తెలిసిన వెంటనే కే.నాగలాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సోమ్లా నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

ఆరోగ్యం ఆత్మ రక్షణకు టైక్వాండో దోహదం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : ఆరోగ్యం,ఆత్మ రక్షణకు టైక్వాండో దోహదపడుతుందని డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు. స్థానిక ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్కిల్ రాయల్ కిడ్స్ టెన్నిస్ అకాడమీలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ఏర్పాటుచేసిన వేసవి టైక్వాండో శిక్షణ శిబిరాన్నిడాక్టర్ శంకర్‌శర్మ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం ఆత్మరక్షణ ఎంతో ఉపయోగ పడతాయని తెలియజేశారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని, ఎండాకాలంలో పిల్లలకు నీడల్లో ఉంచాలన్నారు. అన్ని క్రీడల్లో ఆడించాలని, విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు నీళ్ల,మజా బాటిళ్లు అందించాలన్నారు. నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయుట అందిస్తున్నారని, ఇలాంటి క్రీడల్లో నా వంతుగా ఎప్పుడు సహాయంచేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు రోజు పాల్గొనడం వల్ల చదువుల్లో చక్కగా రాణిస్తారన్నారు.క్రీడల వలన జ్ఞాపకశక్తి, బలం, ధైర్యం, చురుకుదనం, బ్లడ్ సర్కులేషన్, మజిల్ ఫిట్నెస్ పెరుగుదల ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టైక్వాండో వెంకటేశ్వర్లు, వీరేష్ రావు,

నాగరాజ్,వెంకటేష్,శివ షబ్బీర్,హుస్సేన్ లు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత బోడబండ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో బోడబండ జై హనుమాన్ యూత్ విజేతగా నిలిచింది. మొత్తం 16జట్లు పాల్గొనగా ఫైనల్ కు బోడబండ, కోటేకల్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన బోడబండ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 104 పరుగులు చేసింది. అనంతరం చేధన కోసం బరిలోకి దిగిన కోటేకల్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. దీంతో బోడబండ జై హనుమాన్ యూత్ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు వైసీపీ నియోజక వర్గ ఇంచార్జి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి స్పాన్సర్ చేసిన రూ.20,116లను కోటేకల్ వైసీపీ సీనియర్ నాయకులు లక్ష్మన్న అందించారు. అలాగే రన్నర్ జట్టుకు వైసీపీ మండల కన్వీనర్ బిఆర్ బసిరెడ్డి స్పాన్సర్ చేసిన రూ.15,116లను బోడబండ వైసీపీ నాయకులు గుమ్మరాళ్ల గోవిందురాజులు, వడ్డే మధు, ఉప సర్పంచ్ బచ్చాల నాగరాజు, విలేకరి నరసింహులు అందించారు. అలాగే బెస్ట్ బౌలర్ యువరాజు, బెస్ట్ బ్యాట్స్ మన్ వడ్డే రాము, మ్యాన్ ఆఫ్ ది సీరీస్ వడ్డే వెంకటేష్ లకు ట్రోఫీలను నాయకులు అందించారు. నిర్వాహకులు ఆటో నరసింహులు,పులి రామాంజినేయులు, హరి, మోహన్, జై హనుమాన్ టోర్నమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

హై స్కూల్ గోడలో పెరిగిన చెట్టు...పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - హొళగుంద : జడ్పీ హై స్కూల్ గోడలో చెట్లు పెరిగి గోడలు బీటలువారుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపించారు. నాడు నేడు పథకం ద్వారా రెండున్నర కోట్ల రూపాయలు నిధులు మంజూరైనప్పటికీ అధికారులు కాంట్రాక్టర్లు తూతు మాత్రంగా పనులు చేపట్టి చేతులెత్తేశారని ప్రజలు వాపోతున్నారు. హై స్కూల్ మరమ్మతు పనులు ఆర కోరగా చేపట్టి బిల్లులు కాజేశారని ప్రజలు ఆరోపించారు. వర్షానికి గోడలో చెట్లు పెరిగిన అధికారులు పట్టించుకోవడం విడ్డూరంగా ఉన్నదని ప్రజలు ప్రశ్నించారు. హై స్కూల్ సన్ సైడ్ గోడలు పూర్తిగా దెబ్బ తిన్నాయని దీనివల్ల వర్షం నీరు పాఠశాల భవనాల్లో చేరి విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది ప్రజలు పేర్కొన్నారు. నిధులు మంజూరైనప్పటికీ అధికారులు తమకు అనుకూలమైన పనులు చేపట్టి నిర్లక్ష్యంగా వదిలేశారని ఇదెక్కడి న్యాయమని ప్రజలు వాపోయారు హై స్కూల్ మరమ్మత్తు పనులు కొంతమేరవరకే చేపట్టారని మిగిలిన పనులు పూర్తి చేయకుండా వదిలేశారని అన్నారు. ప్రజలు ఆరోపించారు హై స్కూల్లో దాదాపు 2000 మంది విద్యార్థులు

విద్యాబోధన జరుగుతున్నప్పటికీ విద్యార్థులకు తగ్గట్టుగా మంచినీరు సదుపాయం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వాటర్ ప్లాంట్ నిర్మించాల్సి ఉన్నప్పటికీ వాటర్ ప్లాంట్ ను అధికారులు నిర్మించకపోవడంతో కాలువ కలుషిత నీటిని విద్యార్థులు త్రాగి రోగాలకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. వంటగది వద్ద మంచినీటి సదుపాయం లేక వంట మనుషులు వంట తయారీకి నానా అవస్థలుపడుతున్నారు. అలాగే మూత్రశాలలు మరుగుదొడ్లకు మంచినీటి కొరత తీవ్రంగా ఉన్నదని ప్రజలు తెలిపారు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని హై స్కూల్ మరమ్మతు పనులు వేగవంతం చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు. హెడ్మాస్టర్ మల్లికార్జున గౌడ్ ను విచారించగా మరమ్మత్తు పనులు ఇంకా జరగాల్సి ఉన్నదని నిధులు లేక పనులు ఆగిపోయాయని అన్నారు. విద్యార్థులకు తగ్గట్టుగా అన్ని వసతులు కల్పించడానికి చర్యలు చేపడతామని అన్నారు నాబార్డ్ నిధులతో కొత్త భవనాలు నిర్మించామని అన్నారు. విద్యుత్ ఫ్లోరింగ్ తదితర మరమ్మతను జరిగాయని అన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామ సమీపాన 44వ జాతీయ రహదారి ప్రక్కన వెలిసి ఉన్న భీమిలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు జరిగాయి. స్వామివారికి పంచామృత అభిషేకం అష్టోత్తర పూజలు అగమల సేవ వడమాల సేవలు ధూప దీప నైవేద్య పూజలన్నీ పూజారి ఆలయ ధర్మకర్త లక్ష్మిరెడ్డి జరిపించారు. ప్రజలు అత్యధికంగా పాల్గొని దేవునికి తమ మొక్కలు చెల్లించుకున్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

హొళగుంద : హిలగుండ లో ఆదివారం అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో అగ్రహార ఆంజనేయస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు ఆంజనేయ సేవా సమితి సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది స్వామివారి నిపురవీధుల గుండ మేళతాళాలతో భక్తులు ఊరేగించారు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికీర్తన భజన కార్యక్రమాలు జరిగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి ఆలయాన్ని భక్తులుసేవాసమితి సభ్యులు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామ చావిడి వద్ద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం నుంచి స్వామివారి చిత్రపటాన్ని సుందరంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై అధిష్టించారు. మేళతాలతో గ్రామ పురవీధుల గుండా జై హనుమాన్, జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ ఊరేగించారు. స్వామివారి చిత్రపటాన్ని గ్రామ శివారులోని పాతూరి ఆంజనేయ స్వామి గుడి దగ్గరకు తీసుకెళ్లారు. ఆలయ పూజారి బసవరాజు స్వామి ఆంజనేయ స్వామికి ఆకుపూజ, కుంకుమార్చన, బిల్వార్చన, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం, భజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ పెద్దలు లింగన్న, హనుమంతు, జెల్లి హనుమన్న, కృష్ణమూర్తి, రంగన్న అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం లో ఆంజనేయస్వామికి ఉదయం నుంచే గ్రామంలో మహిళలు, వృద్ధులు, యువకులు పెద్దలు ప్రజలు, ఆకు పూజ, అర్చనలు, ప్రత్యేక పూజలు, నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు గొవింద్, విశ్వనాథ్ రెడ్డి, జంగం ప్రకాష్ లు, మాట్లాడుతూ ఈ హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు, ఆంజనేయ స్వామి చిత్రపటానికి తీసుకొని ఎద్దుల బండి మీద పుర వీధుల్లో ఊరేగించారని తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి కీర్తన భజన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మునిస్వామి గౌడ్, పులి కొండ,రంగన్న, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దేవనకొండ : మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని పొట్లపాడు, కోటకొండ, బంటుపల్లి, తేర్నెకల్, దేవనకొండ టర్నింగ్ తదితర గ్రామాలలో హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి పల్లకి, రథోత్సవాలలో గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు.

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో భక్త యోగాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు యోగేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో స్వామివారికి

అభిషేకాలు, మంగళ హారతులు, రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి రథోత్సవాన్ని ప్రధాన వీధుల గుండా దప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : నంద్యాల జిల్లా కలిమిగుండ్ల మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఆంజనేయ స్వామి దేవాలయాల నందు స్వామివారికి భక్తులు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కొలిమిగుండ్ల, మీర్జాపురం, కోరుమానుపల్లి, అంకిరెడ్డిపల్లి, బందర్లపల్లి, తిమ్మనాయిని పేట,కల్వటాల, ఇటిక్యాల, పెట్నికోట, గోరుమానువల్లి తదితర గ్రామాలలో హనుమాన్ జయంతిని వైభవంగా నిర్వహించారు. ఆకు పూజ కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు.కోరుమానిపల్లి, ఇటిక్యాల, మీర్జాపురం తదితర గ్రామాలలో ఆంజనేయ ఆలయాలలో విచ్చేసిన భక్తులకు అన్నదానం గావించారు.

బనగానపల్లె : నంద్యాల జిల్లా మండల కేంద్రమైన బనగానపల్లె పట్టణంలో హనుమన్ జయంతి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. బనగానపల్లె పట్టణంలో ఆంజనేయ స్వామి దేవస్థానం,కొండపేట పెద్ద ఆంజనేయస్వామి దేవస్థానం, రవ్వలకొండ బాల ఆంజనేయ స్వామి దేవసానాలు జయంతి వేడుకల కోసం ముస్తాబు చేశారు. తెల్లవారుజామునే స్వామివారికి ఆరాధన, పంచామృతాభిషేకం, వస్త్రాలంకరణ, వివిద రకాల పండ్లు,పూలతో,తమలపాకులతో అలంకరణ చేసి ప్రత్యక పూజలు చేశారు. ఉదయంనుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను మధ్యాహ్నం అన్నదాన వితరణ కార్యక్రమాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు.బనగానపల్లె ఆంజనేయస్వామి దేవస్థానంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జి కాటసాని ప్రసాద్ రెడ్డి ఆంజనేయ స్వామి

దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని ఆలయాల్లో హనుమ జ్జయంతి సందర్భంగా రాత్రి భజనలు కార్యక్రమాలను నిర్వహించారు.

బేతంచెర్ల రూరల్ : నంద్యాల జిల్లా మండలంలో హనుమాన్ ఆలయాలు ఉన్న ప్రతి గ్రామంతో పాటు పట్టణంలో కూడా హనుమాన్ జన్మోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహి ంచారు. ఉదయం నుండే అన్ని ఆలయాలలో కుంకుమార్చన, హనుమాన్ చాలీసా పారాయణం,ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అనంతరం ఈ సందర్భంగా పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి పట్టణ పురః వీధుల గుండా హనుమాన్ శోభాయమాన యాత్రను అంగళ్ల బజార్, పాత బస్టాండ్, హనుమాన్ నగర్, సంజీవ నగర్, రైల్వే గేట్లు, బోయ పేట మీదుగా దేవస్థానం కు చేరుకునేలా కొనసాగించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,యత్రను ముగించారు.ఈ యాత్ర లో ఎన్నడూ లేని విధంగా అలంకార ప్రాయంతో భక్తులు, ప్రత్యేక ఆకర్షణ దుస్తులు, స్వామి వారికి ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. శోభాయాత్రలో భక్త నిర్వాహకులు గౌరుఉసేన్‌రెడ్డి, నాగ మోహన్ రెడ్డి, పలుకూరు మోహన్ రెడ్డి, ధనుంజయ, మురళి కృష్ణ, మెకానిక్‌రమణ,బాలీశ్వరరెడ్డి,అధికసంఖ్యలో భక్త బృంద సభ్యులు పాల్గొన్నారు.